## కథా సమీక్ష (June 06, 2004 - June 12, 2004) - by నిహార్

Back Home

ఈ పేజీని పంపండి

ఋణానుబంధం - అనూరాధ
http://www.eenadu.net/htm/weekpanel2.asp

కొత్తగా పదవీ విరమణ చేసిన ఓ అయ్యగారికి పేపర్లో అక్షరాలు కనిపించడం ఆగిపోతుంది. వృత్తే దైవంగా భావించి ఇంటి భారాన్ని ఇల్లాలికి మోపి ఏవీ పట్టించుకోని వాళ్ళలో ఈయంగారొకరు. ఇక, కంటిచూపు కోసం రకరకాల వైద్యాలు ప్రయత్నించిన తర్వాత అసలు విషయమేమిటో తెలిసొస్తుంది. రచయిత్రి కథనంలో మంచి పట్టుంది కాని తీసుకొన్న విషయం అంత గొప్పగా లేకపోయేసరికి మామూలు కథగా మిగిలి పోతుంది. సరదాగా ఒకసారి చదువుకోవచ్చు.

నా రేటింగ్ : 3/5

పరవ - వింజమూరు మస్తాన్ బాబు
http://www.andhrajyothy.com/sunday/sundayshow.asp?qry=story

నోరు కట్టుకొని, రెక్కలు ముక్కలు చేసుకొని పిల్లల్ని పెంచుకుంది లచ్చుమవ్వ. ఊళ్ళో లచ్చుమవ్వ అంటే మెచ్చని వారు లేరు. భరత పోయినా పిల్లల అలవాట్లు నచ్చక, ఒక్కర్తే బ్రతికిన గుండె ధైర్యం గల మనిషి.

అలాంటి లచ్చుమవ్వకు ఈ కథ ఒక ఎలిగీ. కథ బాగున్నా, ఇలాంటి పాత్రల గురించి ఇదివరకే ఎక్కడో చదివినట్టనిపిస్తుంది. ఉదాహరణకు, నేనీ మధ్య చదివిన "మల్లెమొగ్గల గొడుగు"లో సరోజినత్త కథ.

కథనం, శైలి బాగున్నాయి. యాస తెలియని వారికి మాత్రం చదవడం పెద్ద చిక్కే.

నా రేటింగ్ : 3.5/5

పీనుగు - బెజ్జారపు రవీందర్
http://www.vaarttha.com/vaarttha/magazine/Story.asp

పదవుల్లో, చదువుల్లో రిజర్వేషన్ ఇచ్చినంత మాత్రాన అందరి బతుకులు బాగుపడుతున్నాయా? అన్న ప్రశ్న వేస్తాడీ రచయిత. సమ్మయ్య చదినంత చదివి ఓ హోటలు పెట్టుకొని బతుకుతుంటాడు. అతని చిన్ననాటి సావాసం జలజ, రిజర్వేషన్ పుణ్యమా అని సర్పంచ్ అవుతుంది. పదవి వచ్చిన కొన్నాళ్ళకే అంతస్తు ఎలా మారిందో, సజీవంగా చిత్రీకరిస్తాడీ రచయిత. కొండల్ని పిండి సొమ్ము చేసుకొనే కాంట్రాక్టర్లను, జనాలను పిండుకొని బతికే లింగన్నను పోల్చి, కొండను, జలజను పీనుగుగా పోల్చి ముగిస్తాడు. ఇతివృత్తం బట్టే తెలుస్తోంది ఇదేమంత ఫీల్ గుడ్ కథ కాదని. సీరియస్

కథంటే ఆసక్తి ఉన్నవాళ్ళు చదువుకోవచ్చు. పోయిన సంవత్సరం నిత్యగాయాలనది అనే చక్కని కథ రాసిన రవీందర్ కలం నుండి మరో చక్కని కథ.

నా రేటింగ్: 4/5

గమ్యం - చెన్నూరి రాంబాబు
http://www.andhrabhoomi.net/kadha.html

ఇద్దరు చిన్ననాటి మిత్రులు. ఒకరు పైచదువులకోసం అమెరికా వెళ్తే, ఒకరు ఆశయాలు, అభిమానాల కోసం ఇండియాలో ఉండిపోతారు. ఇరవయ్యేళ్ళ తరవాత వాళ్ళ కలయిక గురించి ఈ కథ. వారి అభిప్రాయాలు ఎలా మారాయి, అని కాస్త చర్చించి, రచయిత స్వంత అభిప్రాయాల్ని కొంచెం జోడించి ముగుస్తుంది కథ.

అమెరికా వాళ్ళగురించి ఎన్ని తప్పుడు అభిప్రాయాలుండాలో అన్నీ ఉన్నాయి. ఇడ్లీ కి, కాఫీకి మొహం వాచిపోయి ఉంటారని అనుకోవడంలోనే రచయితకెన్ని అపోహాలున్నాయో తెలుస్తుంది. చదవకపోయినా నష్టం లేదు.

నా రేటింగ్: 2.5/5

## మరికొన్ని కథలు

**ముసలమ్మ మరణం** - మధురాంతకం మహేంద్ర
http://www.telugupeople.com/discussion/multiPageArticle.asp?id=12600&page=1
కథంటే కాస్తో కూస్తో ఆసక్తి తెలుగువారు మధురాంతకం రాజారాం గారి కథ తప్పకుండా చదివే ఉంటారు. మధ్యతరగతి జీవితాల్ని కళ్ళకు కట్టినట్టు చెప్పే ఆ పెద్దమనిషి కొడుకే ఈ మహేంద్ర. రాజారాం గారి పుత్రులిద్దరూ కూడా మంచి కథకులుగా పేరు తెచ్చుకున్నారు. మహేంద్ర గురించి, అతని పుస్తకం గురించి మరో సారి రాస్తాను. ఈ కథ మాత్రం తప్పక చదవండి.

**వొళ్ళెరగని నిదర** - స.వెం.రమేశ్
http://www.andhrajyothy.com/sunday/sundayshow.asp?qry=kaverikadalu
గత కొన్ని వారాలుగా ప్రళయకావేరి కథల్లో తనకీ, తాతకీ ఉన్న అనుబంధాన్ని కథలు కథలుగా చెప్పి నవ్వించి, ఏడ్పించిన తర్వాత, ఈ కథ చదివి కంటనీరు పెట్టకుండా ఉండలేము. ఇదే ఈ సిరీస్ లో చివరి కాదని కోరుకుంటున్నాను.

**తేలుకుట్టిన దొంగలు** - భమిడి వెంకటేశ్వర్లు
http://www.andhraprabha.com/sunday/sundayitems.asp?id=ASL20040612113120&eTitle=AP+Sunday+%2D+Literature&rLink=0

కాళ్ళృప్పున్న - కేతువరపు భాస్కర్
http://www.prajasakti.com/sunday/katha.htm

## ఇవి చూసారా? (వ్యాసాలు)

చిన్న పాప : పెద్ద లక్ష్యం
http://www.andhraprabha.com/NewsItems.asp?ID=AP420040612110718&Title=Exclusive&lTitle=%FAxms%BE%BB%BD%5B%F9NRPLi&Topic=0

భయం నీడ లో సంసారాలు: అల్ ఖాయిదా భార్యల జీవితాలు
http://www.andhrajyothy.com/archives/archive-11-6-2004/navshow.asp?qry=/2004/jun/navya/11navya2

"స్వప్న" స్వరాలు
http://www.andhrajyothy.com/archives/archive-12-6-2004/navshow.asp?qry=/2004/jun/navya/12navya3

ఒకప్పటి బందిపోటు రాణి ఈ సినిమా కథానాయిక
http://www.andhrajyothy.com/navshow.asp?qry=/2004/jun/navya/13navya1

జపాన్ యువరాణి దీ మన కథో .. మన వ్యథో!
http://www.eenadu.net/archives/archive-13-6-2004/main4.asp

ఈ విద్యార్థి కి ప్రోత్సాహమిస్తే పరిమళిస్తాడు
http://www.eenadu.net/archives/archive-13-6-2004/story.asp?qry1=19&reccount=21

---

సలహాలకు, సహకారానికీ టామ్ సాయర్ గారికి కృతజ్ఞతలు
మీ సూచనలూ సలహాలూ రచయిత నిహార్ కి తెలియపరచండి.